క్లుప్తంగా

ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న సంఘం సభ్యులు

షాద్‌నగర్‌రూరల్‌: పట్టణంలోని రతన్‌కాలనీకి చెందిన పండ్ల వ్యాపారి మురళీ కుమారుడు సందీప్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో మృతుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు తోటి పండ్ల వ్యాపారులు ముందుకొచ్చారు. ఆదివారం వీధి వ్యాపారుల సంఘం సభ్యులు మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఎండి.వసీం, ఉపాధ్యక్షులు ఎండీ.మతిన్, మీదిపేట రాజశేఖర్, హరీశ్, కోశాధికారి రహమత్‌జానీ పాల్గొన్నారు.

జేపీ దర్గాలో ప్రార్థనలు



దర్గాలో ప్రార్థనలు చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

కొత్తూరు: మహబూబ్‌నగర్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం మండలంలోని ఇన్ముల్‌నర్వ గ్రామంలో ఉన్న ప్రఖ్యాతిగాంచిన జేపీ దర్గాను సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌తో కలిసి బాబాకు చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా ఆయన దర్గాను దర్శించుకున్నట్లు స్థానిక నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ఈట గణేశ్, నాయకులు పెంటనోళ్ల యాదగిరి, అజయ్‌నాయక్, ఇంద్రసేనారెడ్డి, మిట్టునాయక్, తస్లీమ్, గోపాల్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర



మాట్లాడుతున్న నాయకులు

షాబాద్: భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీమ్‌భరత్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని నాగరగూడ పీఎస్‌ఆర్ గార్డెన్‌లో బూత్‌ఏజెంట్లు, బూత్ కమిటీ సభ్యులకు శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎల్గంటి మధుసూదన్‌రెడ్డి, కార్యదర్శులు సురేందర్‌రెడ్డి, సతీశ్, చంద్రశేఖర్, కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, మల్లేశ్, రవీందర్, చెన్నయ్య, నర్సింలు, జాకీర్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలి



చౌదరిగూడలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

కొందుర్గు: మిత్రపక్ష పార్టీల అభ్యర్థిగా బరిలో ఉన్న మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి మద్దతు తెలిపి గెలిపిద్దామని సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దుల జంగయ్య కోరారు. సీపీఐ ఆధ్వర్యంలో ఆదివారం చౌదరిగూడ, లాల్‌పహాడ్, వనంపల్లి తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ.. చేతిగుర్తుకు ఓటు వేసి వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ చౌదరిగూడ మండల కార్యదర్శి వెంకటేశ్, ఏఐటీయూసీ కొందుర్గు మండల కమిటీ అధ్యక్షుడు నర్సింహ, నాయకులు కృష్ణ, లక్ష్మమ్మ, లింగమయ్య, అనంత, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్‌కు సిద్ధంకండి

- పనిముట్లు, విత్తనాలు, ఎరువులు సమకూర్చుకోండి
- వర్షం పడగానే విత్తేలా చూసుకోవాలి
- మండల వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలు



తిర్మలాపూర్ గ్రామంలో ట్రాక్టర్‌తో భూమిని దున్నుతున్న రైతు

షాబాద్: ఖరీఫ్ సీజన్‌లో విత్తనాలు విత్తేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే రైతులు పొలాల్లో పనులు ప్రారంభించారు. ఖరీఫ్ సాగు కోసం రైతులు నాగళ్లు, గుంటుకలు, పలుగు, కర్రలు సమకూర్చుకోవాలి. పెద్ద వ్యవసాయదారులు ముందుగానే ట్రాక్టర్లను సిద్ధం చేసుకొని పనులు చేపట్టాలి. భూమి ఖాళీగా ఉండే సమయంలో బాగా లోతుగా నాగళ్లు, ట్రాక్టర్లతో గానీ దున్నించడం ఎంతో ప్రయోజనంగా ఉంటుంది. కీటకాలు, కలుపు మొక్కల దుంపలు, వేళ్లు సూర్యకిరణాలకు ఎండిపోతాయి. నేల తొలకరి వర్షాన్ని త్వరగా పీల్చుకోవడం ద్వారా త్వరగా పదునుకు వస్తుంది. మట్టినమూనాలు తీసి భూసార పరీక్ష చేయించుకొని, పరీక్షా ఫలితాలను అనుసరించి పోషకాలను సమర్థవంతంగా వినియోగిస్తే సేద్యం లాభదాయకంగా ఉంటుంది. జీలుగ లాంటి పచ్చరొట్ట పైరును వేస్తే వరినాట్లు వేసేవాటికి 4–5 అడుగుల ఎత్తు పెరుగుతుంది. సులభంగా దమ్ము చేసుకోవచ్చు. ఎకరానికి 20–25 కిలోల జీలుగ విత్తనాలను చల్లటం ద్వారా జీలుగు మొక్కలు పెరిగి తేలికగా దమ్ము చేసుకోవడానికి వీలవుతుంది. పశువులు, కోడి ఎరువులను పొలాల్లో చల్లాలి. పసుపు, పత్తి పంటలు సాగు చేసే రైతులు కోడి ఎరువులు తగిన మోతాదులో దున్నిన తర్వాత చల్లాలి. రైతులు పంటలు సాగు చేయడంలో విత్తనాలు ఎంత ముఖ్యమో ఎరువులు కూడా అంతే ముఖ్యం. రైతులు తమ పొలాల్లో ఆరుతడి పంటలైన పత్తి, పసుపు, మిరప, మొక్కజొన్న, జొన్న, ఆముదం విత్తనాలను విత్తుకోవచ్చు. ఇలాంటి విత్తనాల కోసం ఇప్పటి నుంచే ప్రత్యామ్నాయాలను ప్రారంభించాలి.

విత్తన యాజమాన్యం..

- విత్తనాల నుంచి వంద గింజలను వేరు చేయాలి. వీటిని తడిబట్టలో పెట్టి చాప చుట్టినట్టుగా చుట్టి చివరలో రెండు వైపులా ముడివేయాలి.
- గుడ్డ చుట్లను ఏటవాలుగా నిలబెట్టి ఐదురోజుల పాటు రోజుకు రెండుసార్లు నీటిని చిలకరించాలి. ఐదురోజుల అనంతరం గుడ్డచుట్లను నెమ్మదిగా విప్పి వంద గింజలతో మొత్తం ఎన్ని గింజలు మొలకలు వేశాయో లెక్కించాలి.
- 70 గింజలకన్న అధికంగా మొలకలు వస్తే ఆ విత్తనాల్లో మొలక శాతం బాగానే ఉందని గ్రహించాలి. ఈ విత్తనాలను వాడటంలో ఎలాంటి సంకోచం అక్కరలేదు.
- రూపురేఖల ఆధారంగా కూడా విత్తనాలు నాణ్యతను అంచనా వేయొచ్చు. గింజ ఆకారం తగిన పరిమాణంలో ఉండి దాని కన్ను దెబ్బతినకుండా ఉండాలి.
- విత్తనాలు కొనుగోలు చేసిన బిల్లును అడిగి తీసుకోవాలి. అలా చేసినట్లయితే విత్తనాలు మొలకెత్తకున్నా ఆషాపు యజమాని నుంచి కొనుగోలు చేసిన రైతు నష్టపరిహారం పొందేందుకు వీలుంది.

విత్తనాల ఎంపికే కీలకం..



విత్తన శుద్ధి, సస్యరక్షణ తదితర అంశాల్లో జాగ్రత్తగా వ్యవహరించినట్లయితే ప్రతిఫలం బాగా ఉంటుంది. మార్కెట్‌లో నకిలీ విత్తనాలు ఉండే అవకాశం ఉంటుంది. అయితే రైతులు కాస్త తెలివిగా వ్యవహరించినట్లయితే విత్తనాల నాణ్యతను తేలికగా గుర్తించొచ్చు.

–వెంకటేశం, వ్యవసాయాధికారి, షాబాద్

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

టీపీసీసీ కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

షాబాద్: కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని టీపీసీసీ కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, ఎస్.రాంరెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని రుద్రారం, దేవునిగడ్డ, చందనవెళ్లి గ్రామాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పదేళ్లుగా బీఆర్‌ఎస్, బీజేపీలు ప్రజా సంక్షేమాన్ని మరిచాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఐదు గ్యారంటీలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపు కోసం ప్రతీ కార్యకర్త నిరంతరం కృషి చేయాలని కోరారు. కార్యక్రమలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు మంగలి చెన్నయ్య, పామెన నర్సింహులు, సహకార సంఘం వైస్ చైర్మన్ మద్దూరు మల్లేష్, సీనియర్ నాయకులు తమ్మలి రవీందర్, వెంకట్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, లచ్చయ్యగౌడ్, శేఖర్, సత్తయ్య, వెంకటయ్య, బాల్‌రాజ్, కిష్టయ్య, అనంతరెడ్డి, తదితరులు ఉన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి



బహుమతులు ప్రదానం చేస్తున్న ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి

కొత్తూరు: క్రీడల్లో రాణిస్తే విద్యార్థులు, యువతకు ఉజ్వలమైన భవిష్యత్ ఉంటుందని ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గూడూరు గ్రామంలో ఆదివారం నిర్వహించిన గూడూరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇందులో భాగంగా టోర్నమెంట్‌లో గెలిచిన జట్ల సభ్యులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి అహర్నిషలు కృషి చేయాలని సూచించారు. క్రీడాకారులు తమకు ఆసక్తి ఉన్న క్రీడల్లో మరింత నైపుణ్యం సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు అంబటి ప్రభాకర్, సత్తయ్య, కాట్నరాజు, రవినాయక్, దయానంద్‌గుప్త, పద్మారావు, ఆంజనేయులు, దర్శన్, రాములు, దశరథ్‌నాయక్, జయేందర్‌రెడ్డి, దయానంద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి



వృద్ధులతో మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్‌రూరల్: అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని, గ్రామాలకు ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట, మొగిలిగిద్ద, రంగంపల్లి, కందివనం, ఎల్లంపల్లి గ్రామాల్లో బీజేపీ అభ్యర్థి డీకే. అరుణకు మద్దతుగా నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలమూరువిష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ హయాంలోనే దేశం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలించిందన్నారు. దేశాభివృద్ధికి ప్రధాని మోదీ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. గ్రామాలకు ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను ఎన్నికల హామీలను ఎందుకు అమలు చేయలేదని నిలదీయాలని సూచించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే.అరుణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎలికట్టలో గ్రామంలో విష్ణువర్ధన్‌రెడ్డి పిండి వంటలు చేస్తున్న వృద్ధుల వద్దకు వెళ్లాడు. అవ్వా నేను సకినాలు చేస్తా.. మా పార్టీకి ఓటు వేస్తావా.. అనడంతో అక్కడ నవ్వులు కురిశాయి. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దొడల వెంకటేశ్‌యాదవ్, ఇస్నాతి శ్రీనివాస్, ఆకుల ప్రదీప్, ఎంకనోళ్ల వెంకటేశ్, సురేశ్, వెంకటేశ్, నర్సింలు, రమేశ్, రాజు, మహేందర్‌రెడ్డి, నరేశ్, అజయ్, శ్రీను పాల్గొన్నారు.

హిమాయత్‌నగర్‌లో హోం ఓటింగ్



వృద్ధులకు ఓటింగ్ నిర్వహిస్తున్న సిబ్బంది

మొయినాబాద్‌రూరల్: మండల పరిధిలోని హిమాయత్‌నగర్‌లో ప్రత్యేకాధికారి, ఎన్నికల సిబ్బంది హోం ఓటింగ్ నిర్వహించారు. జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా హోం ఓటింగ్ కార్యక్రమాన్ని హిమాయత్‌నగర్‌లో ఆదివారం అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా హోం ఓటింగ్‌లో దివ్యాంగులతో పాటు 85 సంవత్సరాల పైబడిన వృద్ధులకు ఇంట్లోనే ఓటింగ్ ప్రక్రియ చేపట్టామని హోం ఎన్నికల ఓటింగ్ ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్‌రెడ్డి, ఎన్నికల సిబ్బంది తెలిపారు.

ధర్మ సమాజ్ పార్టీతోనే బడుగులకు న్యాయం

కొందుర్గు: ధర్మ సమాజ్ పార్టీ అధికారంలోకి వస్తేనే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేకూరుతుందని ఆ పార్టీ అభ్యర్థి గంట్లవెల్లి రాకేశ్ అన్నారు. ఆదివారం జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోని గుంజల్‌పహాడ్, జాకారం, రావిర్యాల, గుర్రంపల్లి, తూంపల్లి గ్రామాల్లో పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకొని, ఎన్నికల అనంతరం ఎవరు పట్టించుకోవడం లేదని విమర్శించారు. చెప్పుల గుర్తుకు ఓటువేసి ధర్మసమాజ్ పార్టీని గెలిపిస్తే అణగారిన వర్గాలకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు భిక్షపతి, రవి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే నిరుపేదలకు న్యాయం

బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి



మొయినాబాద్‌రూరల్: అమ్డాపూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మొయినాబాద్‌రూరల్: బీఆర్‌ఎస్ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని, హామీల పేరుతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అమ్డాపూర్, కాసీంబౌలి, నదీమ్‌నగర్, ముర్తుజాగూడ గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, ప్రజల వద్దకు వెళ్లి చేవెళ్ల బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీకాంత్, జీవంతు, నాయకులు ఎత్‌మార్‌పల్లి చింతకింది ప్రవీణ్‌రెడ్డి, నర్సింహాగౌడ్, రావూఫ్, అమ్డాపూర్ మాజీ సర్పంచ్ సుధాకర్‌యాదవ్, తిరుపతిరెడ్డి, జైపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, మద్దెపాగ కృష్ణ, సిద్ధయ్య, గొల్ల శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐదు నెలల్లోనే కాంగ్రెస్‌పై వ్యతిరేకత

మొయినాబాద్: అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి అన్నారు. మండల పరిధిలోని సురంగల్ గ్రామంలో ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కారుగుర్తుపై ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని అభ్యర్థించారు.

చేవెళ్లలో కాసాని గెలుపు ఖాయం

చేవెళ్ల: బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు ఖాయమని చేవెళ్ల మాజీ ఎంపీపీ ఎం.బాల్‌రాజ్, మండల అధ్యక్షుడు ప్రభాకర్‌లు అన్నారు. మండలంలోని ఆలూరు, ఎర్రోని కోటాల గ్రామాల్లో ఆదివారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు తోట చంద్రశేఖర్‌రెడ్డి, శేరి శివారెడ్డి, నర్సింలు, వెంకటేశ్, కృష్ణ, రాజు, మానిక్యరెడ్డి, నరేందర్, దండు సత్తి, రాములు, ఎల్లయ్య, రాంప్రసాద్, వడ్ల శ్రీనివాస్, గణేశ్, బాబు తదితరులు ఉన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం



మొయినాబాద్: సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు



కేశంపేట: పాపిరెడ్డిగూడలో..

మొయినాబాద్: ఇరవై ఐదేళ్ల క్రితం ఒకే పాఠశాలలో చదివిన విద్యార్థులందరూ మళ్లీ ఒక్కచోట చేరి పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. చేవెళ్ల మండల పరిధిలోని కందవాడ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1998–99లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం మొయినాబాద్‌లోని ఓ ఫాం హౌస్‌లో 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ వేడుకలు(పూర్వ విద్యార్థుల సమ్మేళనం) నిర్వహించారు. పాఠశాల రోజుల్లో జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.

కేశంపేట: మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1985–86లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. 38 ఏళ్ల తర్వాత కలిసిన విద్యార్థులు అప్పట్లో చేసిన చిలిపి పనులను, పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయుడు భీమయ్యను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అబ్బి సుందరయ్య, మోహన్‌రెడ్డి, ఆంజనేయులు, సురేందర్‌రెడ్డి, నర్సింలు, అమరేందర్‌రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

షాబాద్: మండల కేంద్రంలోని సర్వపతి శిశుమందిర్‌లో పూర్వ విద్యార్థులు ఆదివారం సమ్మేళనం నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులతో పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. వివిధ ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడిన విద్యార్థులు ఒకరినొకరు పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, పాఠశాల కార్యదర్శి రమేశ్, సమితి కార్యదర్శి నారాయణ, కోశాధికారి యాదవరెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, శివరాజ్‌గౌడ్, శశిధర్, గురుస్వామి, మహేందర్ ఉన్నారు.

ఘనంగా మల్లికార్జునస్వామి కల్యాణం



ఉత్సవాల్లో పాల్గొన్న కురుమ సంఘం నాయకులు

చేవెళ్ల: మండలంలోని తంగడపల్లి గ్రామంలో మల్లికార్జునస్వామి ఆలయ వార్షికోవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారి కల్యాణం కనుల పండువగా జరిగింది. ఈ పూజా కార్యక్రమాల్లో కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సదానందం పాల్గొని పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు నాయకులను సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు నర్సింలు, కురుమ సంఘం మండల ఉపాధ్యాక్షుడు దండు సత్తి, నాయకులు సున్నపు వసంతం, జనార్ధన్‌రెడ్డి, రాములు, శ్రీనివాస్‌గౌడ్, మల్లేశం, కుమార్, శ్రీశైలం, నర్సింలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

చేవెళ్ల ఆర్డీఓ సాయిరాం



పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ తీరును పరిశీలించి నాయకులతో మాట్లాడుతున్న ఆర్డీఓ సాయిరాం

చేవెళ్ల: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ సాయిరాం అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆదివారం కొనసాగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను ఆర్డీఓ సాయిరాం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించి మొత్తం 2353 ఓట్లు ఉన్నాయని తెలిపారు. ఈరోజు వరకు 538 మంది పోస్టల్ ఓట్లు పోలైనట్లు తెలిపారు. ఈ నెల 8వ తేదీ వరకు ఈ పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేసుకునేందుకు అవకాశం ఉందని దీనిని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు వేయాలని సూచించారు. ఉద్యోగులు ఇతర ప్రాంతాల్లో విధుల్లో ఉంటారనే వారికి ఈ అవకాశం కల్పించిందని దీనిని అందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం హోమ్ ఓటింగ్ కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఏఓ సురేందర్‌రెడ్డి, చేవెళ్ల తహసీల్దార్ కృష్ణయ్య, తదితరులు ఉన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



మాజీ వైస్ ఎంపీపీ నరేందర్‌రెడ్డికి పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్: అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని కంసాన్‌పల్లి గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ, బీఆర్‌ఎస్ సీనియర్ నేత బసిరెడ్డి నరేందర్ తన అనుచరులతో ఆదివారం మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి పెద్దఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా మండల పరిధిలోని ఎలికట్ట గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నేతలు గుడ్డోళ్ళ కృష్ణయ్య, యాదయ్య, జంగయ్య, శివోళ్ళ యాదయ్యలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు మధుసూదన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఖాజా ఇద్రీస్, బాల్‌రాజ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీగా ఎన్ని నిధులు తెచ్చావు

కేశంపేట: మహబూబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి ఐదేళ్లలో ఎన్ని నిధులు తెచ్చారో ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని సంగెం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహబూబ్‌నగర్ ఎంపీగా చల్లా వంశీచంద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం వారు గ్రామంలో ఉపాధి హామీ కూలీలను కలిసి వారితో మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఇబ్రహీం, వెంకటేశ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నందిగామ: మండల పరిధిలోని వెంకమ్మగూడ తాజా మాజీ సర్పంచ్ రజనీతవీరేందర్‌గౌడ్ తన అనుచరులతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి కండువా వేసి ఆహ్వానించారు. తాజా మాజీ సర్పంచ్ రజనీత వీరేందర్‌గౌడ్‌తో పాటు పలువురు మాజీ వార్డుసభ్యులు సుమారు 20 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లోకి చేరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, మండల అధ్యక్షుడు నర్సింహాయాదవ్ పాల్గొన్నారు.